# చిట్టి కథ

- జెన్



## పండగ

'పండక్కి అల్లుడు
వస్తే బావుండేది'
బాధపడ్డారు
ఆమె తల్లిదండ్రులు.
'సెలవుల్లేవు..'
సర్దిచెప్పింది.
నిజానికి
ఉద్యోగమే లేదు.
కృత్రిమ మేధ ప్రభావం.



## కోడి

పందెంలో
గెలిచేవరకే
పుంజుకు..
ఎన్నికల్లో
నెగ్గేవరకే
ఓటరుకు..
మర్యాద, మన్నన.



## వర్చువల్ సంక్రాంతి

బిగ్‌బాస్కెట్‌లో
గొబ్బెమ్మలు.
స్విగ్గీలో
పొంగలి ప్యాకెట్లు.
అమెజాన్‌లో
ప్లాస్టిక్ ముగ్గులు.
గ్రాఫిక్స్‌లో
భోగి మంటలు.
స్టేటస్‌లో
హరిదాసు బొమ్మలు.
ఘనంగా..
సంక్రాంతి వేడుకలు.



## అరిసెలు

అరిసెల బుట్ట
ఇప్పుడొక
అంటరాని
వస్తువు.
కూతురికి
ఒబేసిటీ.
అల్లుడికి
కొలెస్ట్రాల్.
పిల్లలకు
పుట్టుకతోనే
మధుమేహం.



## గంగిరెద్దు

ప్రతి ఎద్దూ
గంగిరెద్దు కాలేదు.
తల ఊపుతూ
బతికేయడం
చచ్చినంత కష్టం!